క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ మండల సమావేశం రేపు

బెళుగుప్ప: మండల కేంద్రంలోని శ్రీనివాస్ గార్డెన్‌లో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి అధ్యక్షతన మంగళవారం వైఎస్సార్‌సీపీ మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ శ్రీనివాసులు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు, చిత్తూరు జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య హాజరవుతారన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. సచివాలయాల కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, పార్టీ కార్యకర్తలు, వలంటీర్లు హాజరు కావాలన్నారు.

నేడు ఫైనల్ మ్యాచ్

కణేకల్లు: స్థానిక జెడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో నిర్వహించిన ఆర్‌వైఎస్‌ఎల్–2 క్రికెట్ టోర్నీలో భాగంగా సోమవారం ఫైనల్ మ్యాచ్ నిర్వహించనున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు కాపు ప్రవీణ్‌రెడ్డి నిర్వహించిన క్రికెట్ పోటీలు 25 రోజుల నుంచి హోరాహోరీగా సాగాయి. సోమవారం ఉదయం 10 గంటలకు కణేకల్లు ఆర్డీటీ, ఎఫ్‌సీసీ గౌస్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరగనుంది. విజేత జట్టుకు బహుమతులను అందజేయనున్నట్లు కణేకల్లు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, ఆర్గనైజర్లు కావలి ఉదయ్ కుమార్, హంపి, శేఖర్, లోకేష్ తెలిపారు.

226 కొత్త పింఛన్ల మంజూరు

గుమ్మఘట్ట: మండల వ్యాప్తంగా 226 మందికి కొత్త పింఛన్లు మంజూరయ్యాయని ఎంపీడీఓ శ్రీనివాసులు ఆదివారం తెలిపారు. అలాగే 15 గ్రామ సచివాలయాల పరిధిలో 6,137 మంది పింఛన్ లబ్ధిదారులు ఉండగా 4,557 మందికి పింఛన్ మొత్తాన్ని వలంటీర్ల ద్వారా ఇంటింటికి వెళ్లి అందజేశమన్నారు. తెల్లారకమునుపే తలుపు తట్టి పింఛన్లను పంపిణీ చేయడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

అందుబాటులో ఎరువులు

కూడేరు: రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల్లో నాణ్యతతో కూడిన ఎరువులను అందుబాటులో ఉంచింది. వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ నవత ఆదివారం సూచించారు. గొటుకూరు ఆర్బీకేలో 10-26-26, కమ్మూరులో యూరియా, ఉదిరిపికొండలో యూరియా, 20-20-0-13, కలగళ్లలో 10-26-26, 20-20-0-13 , యూరియా, కూడేరు ఆర్బీకేలో యూరియా అందుబాటులో ఉందన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

శెట్టూరు: మండలంలోని చెర్లోపల్లిలో 75 మంది నిరుపేద వృద్ధులకు విశ్రాంత ఎస్‌ఐ కుళ్లాయప్ప దుప్పట్లను పంపిణీ చేశారు. ఆయన మట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇతరులకు సాయం చేయాలన్నారు. కార్యక్రమంలో వృద్ధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంట ధ్వంసం

రాయదుర్గం రూరల్: దారి తగాదాతో దౌర్జన్యంగా మొక్కజొన్న పంటను తొలగించిన సంఘటన మండలంలోని గ్రామదట్ల గ్రామంలో చోటుచేసుకుంది. ఈ మేరకు బాధిత రైతు ప్రహ్లాద రెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. 3.76 ఎకరాల్లో నెల క్రితం మొక్కజొన్న పంట సాగు చేశాడు. దుక్కిదున్నడం , విత్తనం, ఎరువులు తదితర పంటసాగు కోసం ఎకరాకు రూ.20 వేలు ఖర్చు పెట్టాడు. అయితే దివంగత రవీంద్రనాథ్‌రెడ్డి భార్య జె.లక్ష్మి, ఆమె కుమారుడు జే.నాగరాజు వారి పొలంలోకి వెళ్లడానికి పక్కన దారి ఉన్నా , కావాలనే దౌర్జన్యంతో నా పంటను తొలగించారని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. విచారణ చేపట్టి పంట తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదు చేశాడు. క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించిన తరువాత కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత



అనంతపురం ప్రభుత్వాస్పత్రిలో వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ రవి

శెట్టూరు: ఆరోగ్యం బాగోలేక ఆస్పత్రికి వెళ్లిన అడవిగొల్లపల్లికి చెందిన వృద్ధురాలు కుళ్లాయమ్మకు వలంటీర్ రవి ఒకటో తేదీనే పింఛన్ అందజేశాడు. సుమారు 100 కిలోమీటర్లు ప్రయాణించి అనంతరపురం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధురాలికి రూ. 2750 పంపిణీ చేశాడు. దీంతో ఆ వృద్ధురాలు వలంటీర్ వ్యవస్థ శ్రీకారం చుట్టిన సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపింది.

కిటకిటలాడిన ఆలయాలు

కూడేరు: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా చేసుకున్నారు. కూడేరులోని జోడు లింగాల సంగమేశ్వర స్వామి, బసాపురం ఆంజనేయ స్వామి, ముద్దలాపురం, కరుట్లపల్లిలోని రామాలయాలు, కలగళ్ల , కొర్రకోడులో శివాలయాలు, అంతరగంగ, కడదరకుంటలోని ఆంజనేయ స్వామి ఆలయాలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వెళ్లి స్వాములను దర్శించుకున్నారు. దీంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడిపోయాయి.

పేదలకు దేవుడిచ్చిన వరం సీఎం జగన్

- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి
- అవ్వాతాతలకు రూ.2,750 పింఛన్ పంపిణీ చేసిన విప్



రాయదుర్గం టౌన్: 22వ వార్డులో పింఛన్ సొమ్ము రూ.2,750 పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



ఉరవకొండ: పంచాయతీ కార్యాలయం వద్ద పింఛన్ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

రాయదుర్గంటౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన పేదలకు దేవుడిచ్చిన వరమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం 6.30 గంటలకు పట్టణంలోని 22వ వార్డులో పెంచిన పింఛన్ కానుక రూ.2,750ను అవ్వాతాతలకు విప్ పంపిణీ చేశారు. ఇంటి వద్దకే ఎమ్మెల్యే వచ్చి పింఛన్ పంపిణీ చేయడంతో పింఛన్‌దారులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం సచివాలయం వద్ద పింఛన్‌దారులు, కౌన్సిలర్లతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ఆర్థికపరమైన కష్టాలు ఎదురైనా హామీ నిలబెట్టుకుంటూ అర్హతే కొలమానంగా, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీదే అన్నారు. రూ.3 వేల వరకూ పింఛన్ పెంచుతామని సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన మాట మేరకు నూతన సంవత్సర కానుకగా పెంచిన పింఛన్ రూ.2,750ను పంపిణీ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రిగా జగనన్న ఉన్నంతకాలం సంక్షేమ పథకాలకు ఎలాంటి ఢోకా ఉండదని ప్రజలు గట్టిగా విశ్వసిస్తున్నారన్నారు. ప్రజల్లో పూర్తిగా ఆదరణ కోల్పోయిన టీడీపీ సీఎం వైఎస్ జగన్, ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నట్లు ధ్వజమెత్తారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు పెద్ద వన్నూరుస్వామి, షబ్బీర్, ఫకృద్దీన్, కోఆప్షన్ సభ్యుడు శ్రీనివాసులు, వార్డు ఇన్‌చార్జ్‌లు సునార్ ఇస్మాయిల్, బషీర్ అహ్మద్, నిజాముద్దీన్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్‌ఎంజీ ఘని, రఫీక్, వంశీ, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

ఉరవకొండ: దేశంలో 15 రకాల పింఛన్లు పంపిణీ చేస్తున్న ప్రభుత్వాలు ఏవీ లేవని, ఏపీలోని సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం మాత్రమే పేదలకు పింఛన్లు అందజేస్తోందని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఆదివారం ఉరవకొండ మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్ పింఛన్ కానుకలో భాగంగా పెంచిన పింఛన్లు, కొత్త పింఛన్ల పంపిణీ సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఎంపీడీఓ అమృత రాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే విశ్వ మాట్లాడుతూ పేదల సంక్షేమ కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాటుపడుతున్నారన్నారు. చంద్రబాబు హయాంలో కేవలం రూ.400 కోట్లు మాత్రమే పింఛన్లు పంపిణీ చేసేవారని, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ హయంలో 64 కోట్ల మందికి రూ.1,700 కోట్లు పంపిణీ చేయడం చరిత్రాత్మకమన్నారు. అనంతరం మేజర్ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యూ ఇయర్ కేక్‌ను మాజీ ఎమ్మెల్యే కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రమ్మ, వైఎస్ ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, ఈఓ గౌస్‌సాహెబ్, పార్టీ నాయకులు బసవరాజు,షెక్షావలి, సలీం, జీఎంఎస్ మీరంబాషా తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ రూరల్: మండలంలోని మోపిడి గ్రామంలో సర్పంచ్ సిద్ధార్థ, ఎంపీటీసీ సుధ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ లాలెప్ప, నాయకులు ప్రసాద్, పెద్దన్న, అంజనేయులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వజ్రకరూరు: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ టి.రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు పింఛన్ అందజేశారు. ఎంపీడీఓ చంద్రమౌళి, వైఎస్సార్‌సీపీ నాయకుడు అచ్చనాల నాగరాజు, వలంటీర్ భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: మండలంలో 5,658 మంది పింఛన్‌దారులకు రూ.1.55 కోట్ల పింఛన్ పంపిణీ చేస్తున్నామని ఎంపీడీఓ యాదవేంద్ర తెలిపారు. పెంచిన పింఛన్ మొత్తాలను గ్రామాల్లో వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

కల్యాణదుర్గం రూరల్: మండలంలోని బోరంపల్లి, మానిరేవు, ముద్దినాయనపల్లితో పాటు 17 గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు సమావేశాలు నిర్వహించి పెరిగిన పింఛన్ మొత్తాన్ని లబ్ధిదారులకు అందజేశారు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట మేరకు పాలన సాగిస్తున్నారని లబ్ధిదారులు కొనియాడారు.

కంబదూరు: మండలంలోని పింఛన్ లబ్ధిదారులకు వైఎస్సార్‌సీపీ నాయకులు, వలంటీర్లు ఆదివారం పంపిణీ చేశారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన విధంగా పింఛన్ సొమ్ము పెంచడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి నీలి శంకరప్ప, ఆలయ ధర్మకర్త మల్లూరి వెంకటేశులు, ఎంపీటీసీ మల్లేష్, మాజీ ఎంపీటీసీ వెంకటప్ప, నాయకులు గండికోట హనుమంతరాయుడు, వసంతరాయుడు, చంద్ర, పవన్, రామస్వామి, కిరణ్, రాజు, క్రాంతి, ఒంటారెడ్డిపల్లి వెంకటేశులు, బేల్దారి హనుమంతరాయుడు, రిజ్వాన్, కమలాకర్, ప్రవీణ్, వడ్డే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు: జనవరి నుంచి పింఛన్‌దారులకు ప్రభుత్వం మంజూరు చేసిన పెంచిన పెన్షన్ రూ. 2,750ను మండల వ్యాప్తంగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆదివారం ఉదయమే వలంటీర్లు, సర్పంచ్, ఎంటీటీసీలు లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెంచిన పింఛన్ సొమ్మును అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పెరుగు తిమ్మరాజు, భారతి, సత్యనారాయణరెడ్డి, ఈరన్న, వెంకటేశులు, విరుపాక్షి, పాలయ్య, నాగరాజు, వన్నూరుస్వామి, ఎంపీటీసీ పాలాక్షి, వలంటీర్లు పాల్గొన్నారు.

‘గడప గడప’లో సంక్షేమం



మహిళకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

బ్రహ్మసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖమంత్రి ఉష శ్రీచరణ్ అన్నారు. ఆదివారం మండలంలోని కుర్లగుండ గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మంత్రి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. ప్రతి గడపలోనూ లబ్ధిదారులు సీఎం జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ ప్రభుత్వం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ మా కోసం పనిచేసే పేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని కోరారు. జగనన్నకూ నిత్యం తోడుగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ ప్రభావతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రామాంజనేయులు, వీరశైవలింగాయత్ డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి అశోక్ రెడ్డి, శెట్టూరు మండల మాజీ కన్వీనర్ సోమనాథరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేష్‌నాయక్, జీవీఎస్‌ఎస్ శివశంకర్‌నాయక్, పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు కవితమ్మ, రామ్మోహన్, గోవిందప్ప, ఎంపీటీసీలు తిప్పేస్వామి, బూషప్ప తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది కొరత

కూడేరు: మండల రెవెన్యూ శాఖలో సిబ్బంది కొరత ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోంది. ఖాళీ ఉన్న పోస్టులకు ఇన్‌చార్జులను నియమించడంతో పని భారంతో వారు రెండు చోట్ల ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నారు. సకాలంలో పనులు జరగక రైతులు, ప్రజలు , విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. వివరాలు.. అక్రమాలకు పాల్పడడంతో ఇటీవల తహసీల్దార్ శ్రీనివాసులు , వీఆర్వోలు నాగరాజు, సురేంద్రను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. తహసీల్దార్‌గా డిప్యూటీ తహసీల్దార్‌కు బాధ్యతలను అప్పగించారు. చోళసముద్రానికి తిమ్మాపురం వీఆర్వో నరసయ్యకు, కొర్రకోడుకు జల్లిపల్లి వీర్వో లక్ష్మన్నను ఇన్‌చార్జులుగా నియమించారు. వారం క్రితం సీనియర్ అసిస్టెంట్ నిరోషా, ఆర్‌ఐ–1 విజయ్ కుమార్‌కు డిప్యూటీ తహసీల్దార్లుగా పదోన్నతి లభించింది. విజయ కుమార్‌కు ఇదే మండలంలో భూరీసర్వే విభాగం డిప్యూటీ తహసీల్దార్‌గా పోస్టింగ్ ఇవ్వడంతో బాధ్యతలు చేపట్టారు. నిరోషాకి వేరే మండలంలో పోస్టింగ్ ఇచ్చారు. ఆర్‌ఐ, సీనియర్ పోస్టులు కీలకమైనవే. టైపిస్టుగా కలెక్టరేట్‌కు చెందిన వ్యక్తికి పోస్టింగ్ ఇవ్వడంతో కుల, ఆదాయ, ఇతర ధ్రువీకరణ పత్రాల అప్‌లోడ్, ఇతర వాటిపై అవగాహన లేకపోవడంతో పని ఒత్తిడి తట్టుకోలేక సెలవుపై వెళ్లాడు. ఇక జూనియర్ అసిస్టెంట్‌గా వినికిడి, మాట లోపం ఉన్న అమ్మాయిని నియమించారు. ఆమెతో చెప్పి పని చేయించుకోవడానికి అధికారులు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. సిబ్బంది కొరతతో పనులు కోసం ప్రజలు కార్యాలయం చుట్టూ రోజు ప్రదక్షణలు చేస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఖాళీ ఉన్న పోస్టులను భర్తీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఇన్‌చార్జ్ తహసీల్దార్ మధుసూదన్ మాట్లాడుతూ సిబ్బంది కొరత ఉన్నా సాధ్యమైనంత వరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో రెగ్యులర్ ఉగ్యోగులను నియమించేందుకు చర్యలు చేపడతామని ఉన్నతాధికారులు తెలిపారన్నారు.

గెలుపోటములు సమానంగా స్వీకరించాలి



విజేత జట్టుకు కప్, నగదు అందజేస్తున్న విప్ కాపు

రాయదుర్గం: ఆట ఏదైనా గెలుపోటములను సమానంగా స్వీకరించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో 20 రోజులు నుంచి యువ నాయకుడు కాపు ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్‌వైఎస్‌ఎల్ క్రికెట్ టోర్నీ ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. ఫైనల్ మ్యాచ్‌లో విన్నర్ ఫ్రెండ్స్ ఆర్గనైజింగ్ జట్టుకు రూ.10 వేలు, రన్నర్ టీమ్ ఫ్రిన్స్‌లెవెన్స్ జట్టుకు రూ.5 వేలు, కప్పులను తనయుడు కాపు ప్రవీణ్‌రెడ్డి, కోడలు అలైఖ్యరెడ్డితో కలసి విప్ అందజేశారు. విప్ మాట్లాడుతూ యువతలో క్రీడా నైపుణ్యతను వెలికితీసేందుకే సీఎం జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం పురష్కరించుకుని ఆర్‌వైఎస్‌ఎల్ టోర్నీకి కాపు ప్రవీణ్‌రెడ్డి శ్రీకారం చుట్టాడని గుర్తుచేశారు నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నీ విజేతకు రూ.లక్ష అందిస్తామన్నారు. కాపు ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. టోర్నీ విజయవంతానికి కృషి చేసిన మేనేజ్‌మెంట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

‘ముక్కోటి’కి ఆలయాల ముస్తాబు



రాయదుర్గంటౌన్: అలంకరణలో వేంకటరమణస్వామి మూలవిరాట్



వజ్రకరూరు: ముస్తాబైన ఆలయ గోపురం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని కోటలో ప్రసన్న వేంకటరమణస్వామి ఆలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలకు సర్వం సిద్ధం చేశారు. స్వామి దర్శనంతోపాటు ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆదివారం సాయంత్రం నుంచే ఆలయాన్ని విద్యుద్దీపాలంకణ చేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సహస్రనామార్చన, లక్ష తులసి పూజలు నిర్వహించనున్నారు. తెల్లవారుజామున స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా వేణుగోపాలస్వామి ఆలయం, లక్ష్మీనారాయణ స్వామి ఆలయం వరకు తీసుకెళ్లి తులసి తీసుకుని తిరిగి దేవస్థానానికి విచ్చేస్తారు. అలాగే పట్టణంలోని ప్రముఖ ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ పాలకమండలి అధ్యక్షుడు పాలాక్షిరెడ్డి, ఈఓ శ్రీనివాసులు తెలిపారు.

బొమ్మనహాళ్: మండల వ్యాప్తంగా సోమవారం నిర్వహించే ముక్కోటి ఏకాదశికి ఆలయాలన్నీ ముస్తాబయ్యాయి. అర్చకులు, కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బొమ్మనహాళ్‌లో వేంకటేశ్వరస్వామి , ఉంతకల్లులో రుక్మిణీ పాండురంగస్వామి , బొమ్మనహాళ్‌లో పాండురంగస్వామి ఆలయం, నేమకల్లు ఆంజనేయస్వామి ఆలయం, బొమ్మనహాళ్ సత్యనారాయణస్వామి, కల్లుదేవనహళ్లి ఆంజినేయస్వామి ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి పూజలు నిర్వహించనున్నారు.

వజ్రకరూరు: మండల కేంద్రంలోని జనార్దన వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహించనున్నారు. సోమవారం ఆలయంలో స్వామి, అమ్మవారికి ప్రత్యేకపూజలతోపాటు పంచామృతాభిషేకం, ఉత్తర ద్వార దర్శనం, పల్లకీ గ్రామోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, ఈఓ దేవదాస్ తెలిపారు. సాయంత్రం ఆలయ ఆవరణలో లక్షదీపారాధన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. వేడుకలను పురస్కరించుకుని ఆలయాన్ని ప్రత్యేకంగా ముస్తాబు చేశారు.


అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు



రాయదుర్గం: విప్ కాపును సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



ఏపీఐఐసీ చైర్మన్ మెట్టును సన్మానిస్తున్న నాయకులు



ఉరవకొండ: మాజీ ఎమ్మెల్యే విశ్వకు శుభాకాంక్షలు తెలుపుతున్న గుంతకల్లు డీఎస్పీ, సీఐ, ఎస్‌ఐలు

రాయదుర్గం/కళ్యాణదుర్గం/ఉరవకొండ సాక్షి నెట్‌వర్క్: విద్యుత్ వెలుగులు.. టపాసుల మోతలు.. యువత కేరింతల నడుమ 2023 నూతన సంవత్సర వేడుకల్ని రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉవరకొండ నియోజకవర్గాల్లోని ప్రజలు ఊరూరా సంబరంగా నిర్వహించారు. శనివారం అర్ధరాత్రి 11:59 గంటలకు 2022 కు స్వస్తి పలికి, 12:01 నిమిషంలోకి అడుగుపెట్టగానే హ్యాపీ న్యూ ఇయర్ అంటూ 2023 కు కొత్త ఆశలతో స్వాగతం పలికారు. పట్టణాల్లో భారీగా టపాసులు మోత మోగించారు. యువత బైకు లపై ఫికార్లు చేస్తూ కేరింతలు కొట్టారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి స్వగృహం వద్ద శనివారం అర్ధరాత్రి కేక్ కట్‌చేసి పార్టీ శ్రేణులు, అభిమానులు సంబరాల్లో మునిగితేలారు. నూతన సంవత్సర వేడుకలు పురష్కరించుకుని ఆదివారం పట్టణంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహం వద్దకు విప్ చేరుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని ఐదు మండలాల నుంచి ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు వేలాదిగా తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విప్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ 2023లో సరికొత్త ఆశలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అలాగే రాష్ట్ర ఏపీఐఐసీ చైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి స్వగృహం వద్ద కూడా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. పార్టీ నాయకులు, అధికారులు స్వగృం వద్దకు చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు.

- ఉరవకొండ మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి హజరై భారీ కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా గుంతకల్లు డీఎస్పీ నర్సింగప్ప, సీఐ శేఖర్, ఐదు మండలాల ఎస్‌ఐలు వెంకటస్వామి, రాఘవేంద్రప్ప, రామకృష్ణ, రామచంద్రయ్య, సత్యనారాయణతో పాటు తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ అమృతరాజుతో పాటు వివిధ శాఖల అధికారులు, అనధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు, బెళుగుప్ప, కూడేరు మండలాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే భారీ కేక్‌ను కట్ చేశారు. మాజీ ఎమ్మెల్యేకు శుభాకంక్షలు తెలిపే వారు నోటు పుస్తకాలు, పెన్నులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా అనంతపురంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో నియోజకవర్గంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి విశ్వేశ్వరరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.
- జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గిరిజమ్మ, ఎంపీ రంగయ్య, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డిని అనంతపురం లోని వారి స్వగృహంలో ఆదివారం కూడేరు మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నేతలు కలిసి బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
- ఉరవకొండ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి స్వగృహంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో వజ్రకరూరు మ ండలానికి ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి అధికారులు తదితరులు హాజరై నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

కళ్యాణదుర్గం: ఏపీటీఎఫ్ 2023 క్యాలెండర్‌ను ఆదివారం రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ ఏపీటీఎఫ్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ముందుగా మంత్రి కార్యాలయంలో ఏపీటీఎఫ్ నాయకులు మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాయల్ వెంకటేశులు, ఉపాధ్యక్షుడు బొమ్మయ్య, రాష్ట్ర కౌన్సిలర్లు చెన్నకేశవ, రియాజ్ నాయకులు రవి, తిమ్మప్ప, ఎర్రిస్వామి, ఈరన్న, రామప్ప తదితరులు పాల్గొన్నారు. అలాగే ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్)2023 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను రాష్ట్ర స్త్రీ, శిశుసంక్షేమశాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ ఆవిష్కరించారు. రాష్ట్ర నాయకుడు ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి నాగరాజు, జిల్లా నాయకుడు అబ్దుల్ వాహబ్ ఖాన్, జోనల్ నాయకుడు చిత్తప్ప తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



మాజీ ఎమ్మెల్యే విశ్వ సమక్షంలో సీపీఐ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన నాయకులు

ఉరవకొండ: సీపీఐ తాలుకా సహాయ కార్యదర్శి వన్నూర్‌సాబ్ ఆదివారం మరో 10 మంది నాయకులతో కలిసి వైఎస్సార్‌సీపీలో చేరారు. స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సమక్షంలో సీపీఐ నాయకులు వన్నూర్‌సాబ్‌తో పాటు షేక్‌బాను, రజాక్, కొత్తరవి, నబిరసూల్, గుణ, సుధ, సంగమ్మ, నాగలక్ష్మి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, నాయకుడు బసవరాజు పాల్గొన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

వజ్రకరూరు: మండలంలోని చాబాలలో సోమవారం గ్రామ సచివాలయ పరిధిలోని లబ్ధిదారులకు ఫించన్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు సర్పంచులు సోమ శేఖర్‌రెడ్డి, మల్లెల జగదీష్, మాజీ వైస్ ఎంపీపీ నారాయణప్ప ఆదివారం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పెంచిన పింఛన్ సొమ్మును అందజేయడంతోపాటు కొత్త పింఛన్లను మాజీ ఎమ్మెల్యే అందజేస్తారన్నారు. పింఛన్‌దారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివా లయ ఉద్యోగులు వలంటీర్లు హాజరు కావాలని వారు కోరారు.

అన్నం ప్యాకెట్ల అందజేత

రాయదుర్గం: పట్టణంలోని పేదలకు వీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నం ప్యాకెట్లను అందజేశారు. ట్రస్ట్ నిర్వాహకుడు విజయ్‌కుమార్ మాట్లాడుతూ అనాథలు, వికలాంగులు, భిక్షగాళ్లకు సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నదే తమ ట్రస్టు లక్ష్యమన్నారు.

చర్చిల్లో న్యూ ఇయర్ సందడి

రాయదుర్గంటౌన్: పట్టణంలోని రాజీవ్‌గాంధీ కాలనీలోని జీసస్ కాలింగ్ మినిస్ట్రీస్, క్రైస్ట్ చర్చిల్లో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాస్టర్లు క్రీస్తు బోధనలు వివరించారు. కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో జీసస్ కాలింగ్ మినిస్ట్రీస్ పాస్టర్ సాల్మాన్ హంపణ్ణ, క్రైస్ట్ చర్చి పాస్టర్ విక్టర్, క్రైస్ట్ చర్చి అధ్యక్షుడు కొలిమి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు: నూతన సంవత్సరం వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సీ అండ్ ఐజీ మిషన్ చర్చి, ములకనూరు బెరాక ప్రార్థన మందిరాలతో పాటు ఇతర చర్చిలలో కూడా కొత్త సంవత్సరం వేడుకలు క్రైస్తవులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాస్టర్లు జేమ్స్, ప్రభుదాసు, సంఘపెద్దలు ప్రభాకర్, జోషఫ్‌రెడ్డి, జోయెల్, విల్సన్, జయరాజు,కుమార్, బాబు తదితరులు పాల్గొన్నారు.

రాగద్వేషాలు వీడి.. కొత్త జీవితం ప్రారంభించాలి

రాయదుర్గం: ప్రతి ఒక్కరూ రాగద్వేషాలు వీడి.. కొత్త జీవితాన్ని ప్రారంభించేలా నూతన సంవత్సరాన్ని ఉపయోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి సూచించారు. పట్టణంలోని ఓం శాంతి ఆధ్వర్యంలో ఆదివారం కేక్ కట్ చేసి క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విప్ కాపు మాట్లాడారు. మనిషిలోని పగ, ప్రతీకారాలు, చెడు అలవాట్లు తొలగించుకోవాలనే మార్పునకు కొత్త ఏడాది దిక్సూచిగా నిలవాలన్నారు. ఆధ్యాత్మిక చింతనతోనే ప్రశాంతత సాధ్యమదన్నారు. కార్యక్రమంలో ఓం శాంతి సభ్యులు యోగేశ్వరి, బిందు, జ్యోతి, గోపి, ప్రసాద్, నారాయణ, గోవిందు, రఘు, సిద్దప్ప, శివశంకర్ పాల్గొన్నారు.